REGD: NO. H. 18 విడిప్రతి 0-20 న. పై. 15-5-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 20



మద్రాసు చిత్ర నిర్మాతలు, నటులు ముఖ్యమంత్రికి ధన్యవాదం సమర్పిస్తున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి దంపతులతో శ్రీ ఎన్. టి. రామారావు ప్రభృతులు

హైకోర్టు స్టే ఉత్తరువుమూలంగా నెల్లూరు జిల్లాలో

# 114 పంచాయతీ ఎన్నికలు నిల్చిపోతాయా?

## నెల్లూరుతాలూకా వల్లూరు, మొల్లూరు, ఈపూరు దావాలపర్యవసానం

తమ పంచాయతీలను విభజించి, ఏ కారణము చెప్పకుండా, తాము పంచాయితీ యిచ్చుకునే వ్యవధి యివ్వకుండా తిరుగా ఆ విభజనను రద్దుచేస్తూ కలెక్టరు జారీచేసిన ఉత్తరువు చట్టవిరుద్ధమని, అది చెల్లనేరదని నెల్లూరు తాలూకా వల్లూరు పంచాయతీకి చెందిన శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి, మొల్లూరు పంచాయతీకి సంబంధించిన కందుకూరు తాలూకా ముప్పాళ్ళ పంచాయతీకి సంబంధించికూడా హైకోర్టు ఇలాంటి స్టే ఉత్తరువే యిచ్చినట్లు తెలుస్తున్నది.

వల్లూరు, మొల్లూరు పంచాయతీలకు సంబంధించి యిచ్చిన స్టే ఉత్తరువులను రద్దుచేయవలసిందిగా శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి, శ్రీ దువ్వూరు ఆదిశేషారెడ్డి గారలు 11 తేది పిటిషన్లు దాఖలుచేశారు.

పంచాయతీలకు హైకోర్టు ఈ 'స్టే' అన్వయిస్తుందని న్యాయశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై హైకోర్టు వేరొక వివరణ యిస్తేతప్ప, ఈ 114 పంచాయతీల ఎన్నికలుకూడా నిల్చిపోవలసి వుంటుందని వెలిబుస్తున్నారు. ఈ 114 పంచాయతీలలో సమితిఅధ్యక్ష, అభ్యర్థులుకూడా కొందరున్నారని, అందువల్ల జిల్లానాయకులు ఆందోళనచెందుతూ, దీనిపై వివరణపొందుటకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది.

లోగడ 27-2-64 తేది కలెక్టరు కొన్ని పంచాయతీలకు సరియైన నోటీసు యిస్తూ, వాటిని విభజించివుండినారు. ఇలా విభజింపబడినపంచాయతీలు జిల్లాలో 114 వుండినవి. కాని తర్వాత ప్రభుత్వఆదేశాన్ని అనుసరించికాబోలు, ఈ పంచాయతీల విభజనను రద్దుచేస్తూ, అవిధంగా ఎందుకు చేయకూడదో పంచాయితీ చెప్పుకోవలసిందిగా కోరుతూ, రెండురోజుల వ్యవధినిస్తూ, 21-3-64 తేది కలెక్టరు నోటీసు

—కొరవ 7-వ పేజీలో

నెల్లూరుజిల్లా నియోజకవర్గ స్థానిక సంస్థల ఓటర్లకు

ఎస్. వి. కృష్ణారెడ్డి విజ్ఞప్తి

నన్ను శాసనమండలికి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి ఒక అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నిర్ణయించింది. జిల్లాలోని పంచాయతీ సమితి సభ్యులు, జిల్లాపరిషత్తు సభ్యులు, నెల్లూరు–గూడూరు మునిసిపల్ కౌన్సిలర్లు తమ

మొదటి ఓటును

నా కిచ్చి, ప్రజాసేవా రంగంలో ప్రత్యక్షంగా పాల్గొనే మహదావకాశాన్ని ప్రసాదించ వలసిందిగా ప్రార్థిస్తున్నాను.



గూడూరు, 15-5-64.

మీ సహకారాన్ని అర్థించే ప్రజాసేవాభిలాషి,
సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి.

శ్రీ దువ్వూరు వీరరాఘవరెడ్డి, ఈపూరు విలేజ్ II కు చెందిన శ్రీ జనకాల సుందరరామిరెడ్డిగారలు వేసిన రిట్ దావాలు హైకోర్టులో అడ్మిట్ చేసుకోబడి, సదరు పిటిషన్ల పర్యవసానం తేలువరకు కలెక్టరు 23-3-64 తేది జారీచేసిన ఉత్తర్వుపై ఎలాంటి చర్యా తీసుకోరాదని స్టే ఆర్డరు యిచ్చారు. అంతేపై పంచాయతీ ఎన్నికలు ప్రస్తుతానికి నిల్చిపోయాయన్నమాట.

కాని, కలెక్టరుకు యింకా నోటీసు జారీకానందువల్ల, హైకోర్టువారు వాయిదావేసినట్లు తెలుస్తున్నది.

వల్లూరు మొల్లూరులకు సంబంధించి, హైకోర్టుయిచ్చిన స్టే ఉత్తరువులో, కలెక్టరు 23-3-64 తేది జారీచేసిన ఉత్తరువును వుదహరించి దానిపై ఎలాంటిచర్య జరుగకూడదని ఆదేశించినందువల్ల, సదరు కలెక్టరు ఉత్తరువువర్తించే జిల్లాలోని 114

## హైదరాబాదు లేఖ

### ఆంధ్రరాష్ట్రానికి అడుగడుగునా అవాంతరాలు, ఆటంకాలు

ధరల సమస్యను ఏమైనాసరే తప్పనిసరిగా పరిష్కరించి తీరాలనే ఆకాంక్ష, మాజీముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారికి గట్టిగా వున్నట్లు కనపడుతున్నది.

ఇటీవల విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఇలా అన్నారు: నిత్యజీవితావసరమైన వస్తువులధరలు అప్పుడప్పుడు పెరుగుతూ వస్తున్నాయి. ఇవి పెరిగిన కొద్దీ వేతనాలు, కరువుభత్యాలు పెంచాలని ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేయడం, వేతనం పెంచగానే ధరలు ఇంకా పెరిగిపోవడం జరుగుతున్నది. పోనీ ధరలు పెరిగినంతలో రైతుకేమైనా ప్రయోజనం కలుగుతున్నదా అంటే అదీ లేదు. అటు ఉత్పత్తిదారులైన రైతులుకాని, ఇటు కొనుగోలు దారులుగాని సంతృప్తి పరచలేక పోతున్నది ప్రభుత్వం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వం ఎంతోకాలం ఇలాంటి దశలో వుండజాలదు. సమస్యను ఇక పరిష్కరించకుండా వుండడానికి వీల్లేదు.

అఖిలభారత స్థాయిన ఈ సమస్యకు నిర్దుష్టమైన పరిష్కారమార్గం ఆలోచించాలనికోరుతూ, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఒకపథకాన్ని ఇందుకోసం రూపొందించామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

మరో ముఖ్యమైన విషయం చారేమన్నారంటే, ప్రభుత్వోద్యోగులలో చిత్తశుద్ధి, శ్రద్ధ తగ్గుతోంది. ఇందువలన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తగిన ఫలితాలు రావడంలేదు, పైగా అపఖ్యాతి మాత్రం మిగులుతోంది. ప్రజాధనం దుర్వినియోగమవుతున్నది.

ముఖ్యమంత్రిని వేధిస్తున్న సమస్య మరొకటివుంది. అదికూడా రాష్ట్రావుద్యోగులకు

—కొరవ 7-వ పేజీలో



## కారు ప్రమాదంలో పి. వి. జి. రాజు

ఆంధ్రవిద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు పంజాబు రాష్ట్రంలో పర్యటిస్తూ, 11 తేది రాత్రి నాంగల్ సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో తలకు బలమైన గాయములు తగిలి, ఇప్పటికీ స్పృహరాకుండా, ప్రమాద పరిస్థితులు దాటకుండా, చండీఘర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిభార్య,

—కొరవ 7 వ పేజీలో

శ్రీ పెనుశిల నృసింహ స్వామివారి
బ్రహ్మోత్సవములు

22-5-64 మొదలు 26-5-64 తేది వరకు
శ్రీ స్వామివారి కోనలో - పంచాహ్నికముగా జరుగును.

22-5-64 తేది శుక్రవారం:
అంకురార్పణ - రాత్రి 10 గం॥ నుండి అశ్వవాహనసేవ.

23-5-64 తేది శనివారము:
ఉదయం ధ్వజారోహణ - రాత్రి 10 గం॥ నుండి హనుమంతుసేవ

24-5-64 తేది ఆదివారము:
నృసింహజయంతి - రాత్రి 10 గం॥ నుండి గరుడసేవ.

25-5-64 తేది సోమవారం సా॥ 6 గం॥ నుండి
కల్యాణమహోత్సవం,
రాత్రి 10 గంటల నుండి ఏనుగవాహనం.

26-5-64 తేది మంగళవారము:
ఉ॥ ధ్వజావరోహణ - రాత్రి వసంతోత్సవం - పల్లకిసేవ.

పెంచల వెంకటసుబ్బయ్య, హెరిడిటరీ ట్రస్టీ.
ఎ. ఎల్. నరసింహయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

